సదాశివపేట : ఆరూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి

కోహీర్: చింతల్‌ఘాట్ గ్రామంలో నిర్వహిస్తున్నగ్రామసభ

సిర్గాపూర్ : ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హుల పేర్లు నమోదు చేయాలని కోరుతున్న స్థానికులు

రాయికోడ్ : మండల పరిధలోని హస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న అధికారులు

కోనాపూర్‌లో ఐమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఐమాస్ట్ లైట్లు ప్రారంభం

కొండాపూర్, జనవరి 21 : మండల పరిధిలోని సీహెచ్ కోనాపూర్ గ్రామంలో మంగళవారం క్రికెట్ స్టేడియం గ్రౌండ్‌లో ఐమాస్ట్ లైట్లను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. మండల మాజీ జడ్పీటీసీ పద్మావతి పాండురంగం, మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, క్రికెట్‌స్టేడియం నిర్వాహకుడు హైమద్, మండల కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు నాగేశ్, మాణయ్య, జయరామ్, వీరేశం, శ్రీనివాసాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

మనూరు, జనవరి 21 : పేకాట ఆడుతున్న పలువురిపై కేసు నమోదు చేశామని మంగళవారం మనూరు ఎస్సై శంకరయ్య తెలిపారు. మనూరు మండల పరిధిలోని రాణాపూర్ గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. 8 మందిని అదుపులో తీసుకొని రూ.53667 నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మెరుగైన విద్యనందించాలి

సిర్గాపూర్, జనవరి 21 : విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా మెరుగైన విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సిర్గాపూర్‌లో జరిగిన గణిత టీచర్ల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయుల కృషితోనే ఇమిడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం ఈవో నాగారం శ్రీనివాస్, సీఆర్‌పీ శివకుమార్, టీచర్లు రహీం, దత్తు, నిహారిక, శ్రీ రాం, లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఉన్నతోద్యోగాలు సాధించాలి

మోడల్ పేపర్స్, పెన్నులను అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినొద్దీన్

కోహీర్, జనవరి 21: విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినొద్దీన్ సూచించారు. మంగళవారం సాలార్ ఆండ్ మిల్లత్ ఆధ్వర్యంలో తయారు చేసిన మోడల్ పేపర్స్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులను కోహీర్ ఉర్దూ మీడియానికి చెందిన పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు అత్తార్ అహ్మద్, మండల అధ్యక్షుడు రఫీ, ఎంఈవో జాకీర్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఆర్డీఏ దవాఖానకు ఇద్దరు కార్మికుల తరలింపు

జిన్నారం (బొల్లారం) జనవరి 21 : జిన్నారం మండలంలోని ఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడలోని శ్రీకర ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ వద్ద ప్యూజ్ పేలుడు ఘటనలో రసాయనాలు మీద పడి తీవ్రంగా గాయపడ్డ ఈశ్వరచంద్ర అగారియా, పుష్ప రాజ్ కార్మికులను నగరంలోని డీఆర్డీఏ దవాఖానకు తరలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఫ్యాక్టరీస్ ఆఫ్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం రాత్రి పరిశ్రమలో పేలుడు జరిగి గోడ కూలిన సంఘటన తెలిసిందే. మరో ఐదుగురు కార్మికులు బ్రిజేష్, సుందర్ సింగ్, చాంద్ ప్రతాప్, షేక్ అన్వర్, నీలేష్‌సింగ్ కోలుకుంటున్నారని తెలిపారు. పరిశ్రమను సందర్శించి, ప్రమాద ఘటనపై పూర్తి విచారణ చేస్తున్నట్లు అధికారి తెలిపారు.

పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేలేటి ప్రశాంత్

రామచంద్రాపురం,జనవరి 21: పటాన్‌చెరు నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేలేటి ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్‌లో రెండోసారి ప్రశాంత్‌ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జోసెఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శంకర్, కోశాధికారిగా యోహానుతో పాటు సభ్యులను నియమించారు.

భద్రతపై బ్యాంకు అధికారులు దృష్టి సారించాలి

జహీరాబాద్, జనవరి 21 : జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల భద్రతపై సంబంధిత బ్యాంకు అధికారులు దృష్టి సారించాలని జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని డీఎస్పీ కార్యాలయ ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ అధికారులతో బ్యాంకు, ఏటీఎం భద్రత ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సమావేశంలో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం, పట్టణ ఎస్సై కాశీనాథ్, రూరల్ ఎస్సై ప్రసాద్‌రావు, కోహీర్ ఎస్సై సతీశ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

జహీరాబాద్: ఖలీల్‌పూర్‌లో అధికారులను నిలదీస్తున్న మహిళలు

గుమ్మడిదలలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

అందోల్: అల్మాయిపేట్‌లో పాల్గొన్న ఆర్డీవో పాండు, స్పెషల్ ఆఫీసర్ గీత

పటాన్‌చెరు రామేశ్వరంబండలో నిర్వహిస్తున్న గ్రామసభ

హత్నూర : చింతల చేరులో గ్రామ సభలో పాల్గొన్న అధికారులు,ప్రజలు

కొండాపూర్: మల్కాపూర్‌లో నిర్వహిస్తున్న గ్రామసభ

సర్కారుపై ప్రజాగ్రహం

రామచంద్రాపురం : ఉస్మాన్‌నగర్ గ్రామసభలో ఖాళీగా ఉన్న కుర్చీలు

సంగారెడ్డి జనవరి 21(నమస్తే తెలంగాణ) : సంగారెడ్డి జిల్లాలో గ్రామసభలు నిలదీతలు,నిరసనలతో హోరెత్తాయి. గ్రామాలకు వచ్చిన అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు మాట తప్పుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహా సొంత నియోజకవర్గమైన అందోల్‌లోని పుల్కల్‌లో జరిగిన గ్రామసభలో ప్రజలు నిరసనకు దిగటంతో అధికారులు అర్ధంతరంగా సభను ముగించుకుని వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో పంచాయతీ పారిశుధ్యం సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాల్సి వచ్చిందంటే తొలిరోజు గ్రామసభలు ఎలా సాగాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాలోని చాలాచోట్ల ప్రజలు నిరసనలకు దిగారు. మంగంపేట గ్రామంలో ప్రజలకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు నిరసనలో పాలుపంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా అమలు కోసం మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని 184 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించింది. పూర్తిగా పోలీసుల పహారాలో గ్రామసభలు జరిగాయి. ప్రతి గ్రామసభకు ఎస్సై, ఏఎస్సై, నలుగురు పోలీసు సిబ్బంది హాజరై సభలో గొడవ జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చాలా గ్రామాల్లో ప్రజలు పోలీసులు ఉన్నప్పటికీ తమ నిరసన వ్యక్తం చేశారు. తొలిరోజు రేషన్‌కార్డుల కోసం 8451, రైతుభరోసాకు 536, ఆత్మీయభరోసా కోసం 797, ఇందిరమ్మ ఇండ్ల కోసం 2513 దరఖాస్తులు వచ్చాయి.

పుల్కల్‌లో అర్ధంతరంగా ముగిసిన గ్రామసభ

మంత్రి దామోదర రాజనర్సింహా నియోజకవర్గంలోని పుల్కల్‌లో గ్రామసభను అధికారులు పూర్తి చేయకుండా అర్ధంతరంగా ముగించుకుని వెళ్లారు. గ్రామసభ ప్రారంభం కాగానే గ్రామానికి చెందిన పలువురు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హులకు పథకాలు వర్తింపజేయకుండా అనర్హుల పేర్లు జాబితాలో చేర్చారని అధికారులను నిలదీశారు. రేషన్‌కార్డుల కోసం గతంలోనే దరఖాస్తు చేసుకున్నామని వాటిని సంగతి ఏమైందని అధికారులను ప్రశ్నించారు. పుల్కల్‌లో డబుల్‌బెడ్ రూమ్‌లు పూర్తి అయినా ఎందుకు పంపిణీ చేయకుండా కొత్తగా ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎందుకు ఎంపిక చేస్తున్నారని నిలదీశారు. ఇప్పుడు ఎంపికైన లబ్ధిదారులు ఇళ్లు ఎప్పటికి వస్తాయని ప్రశ్నిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పలేక అర్ధంతరంగా గ్రామసభ నుంచి వెళ్లిపోయారు.

నిరసనలు.. నిలదీతలు

గుమ్మడిదల మండలంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజలు అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడంలేదని ఆందోళనకు దిగారు. గుమ్మడిదలలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 490 మంది దరఖాస్తు చేసుకుంటే 270 మందికి ఇళ్లు మంజూరు చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 70 మందికి మాత్రమే కొత్తరేషన్‌కార్డులు ఇవ్వడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజలు గొడవ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటంలేదని అధికారులను ప్రశ్నించారు. అన్నారం, దోమడుగు, బొంతపల్లి గ్రామాల్లో సైతం ప్రజలు గ్రామసభల్లో నిరసన వ్యక్తం చేశారు. జిన్నారం మండలం మంగంపేట గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్తరేషన్‌కార్డుల కోసం ప్రజలు నిరసనకు దిగారు. గ్రామంలో కేవలం కాంగ్రెస్ నాయకులు సూచించిన వారికే పథకాలు వర్తింపజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు నరేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గ్రామసభలో నిరసనకు దిగారు. చివరకు పోలీసులు కలుగజేసుకుని గ్రామసభ కొనసాగించారు. న్యాల్‌కల్ మండలం ఖలీల్‌పూర్ గ్రామ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎందుకు ఇవ్వడంలేదని మహిళలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూములు ఉన్నవారి పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. భూమిలేని వారందరికీ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఝరాసంగం మండలం మాచనూరు, నర్సాపురం గ్రామాల్లో ప్రజలు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అధికారులను ప్రశ్నించారు. అర్హులైనవారికి పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మాచనూరు గ్రామంలో లాజర్ అనే దివ్యాంగుడు తనకు ఏ పథకం వర్తింపజేయకపోవడంపై కన్నీరు పెట్టుకున్నారు. తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని, పింఛన్ కోసం దరఖాస్తు పెట్టుకొని నెలలు గడిచినా ఇంతవరకు మంజూరు కాలేదని అధికారులు ఎదుట కంటతడిపెట్టుకున్నాడు. నారాయణఖేడ్ మండలం ర్యాకల్ గ్రామంలో ఆత్మీయ భరోసా పథకం అనర్హులకు ఇచ్చారని ప్రజలు నిరసన తెలిపారు. సిర్గాపూర్ మండలం చీమల్‌పాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అనర్హులకు ఇచ్చారని అర్హులకు పథకం వర్తింపజేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

- గ్రామసభల్లో నిలదీతలు.. నిరసనలు
- సమాధానం చెప్పలేక వెనక్కితిరిగి వెళ్లిన అధికారులు
- మంత్రి దామోదర నియోజకవర్గంలో అర్ధంతరంగా సభ ముగింపు

జిన్నారం (బొల్లారం) : జంగంపేట గ్రామసభలో సోమ్మసిల్లి పడిన వృద్ధురాలు

జిన్నారం (బొల్లారం) : మంగంపేట గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునిపల్లి : బోడపల్లిలో నిర్వహించిన గ్రామ సభ

అమీన్‌పూర్ : కిష్టారెడ్డిపేట గ్రామసభలో మాట్లాడుతున్న కమిషనర్ జ్యోతి రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కలెక్టర్ వల్లూరు క్రాంతి

చేర్యాల్ గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కంది, జనవరి 21 : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కంది మండలం చేర్యాల్‌లో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలులో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టామన్నారు. కంది మండల తహసీల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, జనవరి 21 : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి జానకీరెడ్డి, అర్డీవో రాంరెడ్డి అన్నారు. మంగళవారం మొగుడంపల్లి మండలంలోని గోటిగార్‌పల్లి, జహీరాబాద్ మున్సిపలిటీలోని మాణిక్‌ప్రభు కాలనీ ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో పాల్గొని పరిశీలించారు.

గోడిగార్‌పల్లిలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

చిరుధాన్యాల్లో పోషక పదార్థాలు

జహీరాబాద్, జనవరి 21 : పాత పంట లైన చిరుధాన్యాలోనే పోషక పదార్థాలు అధికంగా ఉంటాయని జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ డీడీఎస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ దివ్య వెలుగురి అన్నారు. మంగళవారం మండలంలోని అల్గోల్‌లో 25వ పాతపంటల జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత పంటలైన తైదలు, కొర్రలు, సామలు, సజ్జ, జొన్న, పెసర, మినుము తదితర పంటల్లో అనేక పోషక పదార్థాలు ఉంటాయని, వాటిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులు గుండా డీడీఎస్ మహిళా సంఘాల సభ్యులు, మహిళలు ఆటపాటలు, కోలాటం మధ్య పాతపంటల విత్తనాలతో కూడిన ఎడ్ల బండ్లతో ఊరేగింపును చేపట్టారు. డీడీఎస్-కేవీకే శాస్త్రవేత్త సాయి ప్రియాంక, డీడీఎస్ సూపర్‌వైజర్ నర్సమ్మ, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజూల, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అల్గోల్ లో స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజాప్రతినిధులు,మహిళలు

మళ్లీ పెరుగుతున్న చలి తీవ్రత

జహీరాబాద్, జనవరి 21: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజవర్గంలో చలి తీవ్రత మళ్లీ పెరిగిపోతుండంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మంగళవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల పరిధిలోని కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలోనే మండల కేంద్రమైన కోహీర్‌లో 7.0 కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. న్యాల్‌కల్, అల్గోల్‌లో 8.4 మల్చాల్మాలో9.0, సత్వార్‌లో 9.2, దిగ్వాల్, ఝరాసంగంలో 9.6, మొగుడంపల్లిలో 10.1, జహీరాబాద్ 10.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. పెరుగుతున్న చలి, ఎండల తీవ్రత నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

కూతురును హత్య చేసిన తండ్రి

రాయికోడ్, జనవరి 21: భార్యకు సంబంధించిన ఎలాంటి అన్నవాళ్లు లేకుండా చేసేందుకు తండ్రి తన కూతురును హత్య చేసిన ఘటన రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలోని సంగాపూర్‌లో చోటు చేసుకుంది. జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సంగాపూర్ గ్రామానికి చెందిన మధుగడ సతీశ్‌కు అదేగ్రామానికి చెందిన ఎరుకలి అనితతో 12 ఏండ్ల కింద వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు. హరిత (6), వైష్ణవి (11). రెండు నెలల కింద భార్యాభర్తల మధ్య విబేధాలు రావడంతో అనిత ఇంటి నుంచి వెళ్లిపోయింది. నెల కింద చిన్న కూతురు హరిత మృతి చెందింది. రెండో కూతురు వైష్ణవి ప్రతిసారి తన తల్లి దగ్గరకు పోతనని అటో స్టాండ్ వరకు పోయేదని తెలిపారు. ఈ విషయంలో సతీశ్ తన భార్యకు సంబంధించిన అనవాళ్లు తన వద్ద ఏమీ లేకుండా చేయాలని అలోచనతో ఈ నెల 10న తెల్లవారుజామున వైష్ణవిని మీ అమ్మ దగ్గరికి తీసుకొని పోతానని నమ్మించి, గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లి.. బావిలో తోసేశాడు. పాప మృతిపై నానమ్మ సమమ్మ ఫిర్యాదు చేయడంతో సతీశ్‌ను విచారించడంతో నేరం ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్సై నారాయణ, పీఎస్సైలు వెస్లీ, నికిత్ ఉన్నారు.

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే..

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో ఓ దివ్యాంగుడు

దివ్యాంగుడు ప్రశాంత్‌ను పలకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జనవరి 21: కాంగ్రెస్ హయాంలో రూ.500లు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను కేసీఆర్ ప్రభుత్వం రూ.2016కు పెంచి ఆదుకుంది. రూ.6వేలకు పెంచుతామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది గడిచినా పింఛన్‌ను పెంచకుండా మోసం చేసింది. ఇది ఓ దివ్యాంగుడు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డితో అన్న మాటలు. మంగళవారం నారాయణఖేడ్ మండలం అబ్బెందకు వెళ్లిన భూపాల్‌రెడ్డికి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఎర్రోళ్ల ప్రశాంత్ ట్రైసైకిల్‌పై వస్తూ భూపాల్‌రెడ్డిని పలకరించాడు. దీంతో మీకు రూ.6వేల పింఛన్ వస్తుందా అని భూపాల్‌రెడ్డి ప్రశ్నించగా దివ్యాంగుడు పైవిధంగా స్పందించాడు. బీఆర్ఎస్ అధికారం చేపట్టి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని స్పష్టం చేశాడు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నారాయణఖేడ్ మండలం అబ్బెంద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోరంచ అమ్రుత్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నాయకులు నవాబ్, సుదర్శన్‌రావు, హనుమంతు, సంజీవ్, ఏసు, నర్సింహులు, మధు, మోహన్, ప్రశాంత్‌సాగర్ ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే రహదారుల అభివృద్ధి

నారాయణఖేడ్, జనవరి 21: నారాయణఖేడ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఊహించని రీతిలో రహదారులను అభివృద్ధి చేయడం జరిగిందని, కాంగ్రెస్ నాయకులు మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లను సైతం తాము మంజూరు చేయించినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీపై తనపై దుష్ప్రచారం చేయడం మానుకొని నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తే తాను పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు నగేశ్, రవీందర్‌నాయక్, ఎం.ఏ. నజీబ్, పరశురామ్, అభిషేక్ శెట్కార్, వెంకటేశం, సిద్దు, సుదర్శన్‌రావు, రాజు, మశ్చందర్, ఉబేద్‌లు ఉన్నారు.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లు అమలు చేయాలి

కంది, జనవరి 21 : ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఓడీఎఫ్ అధికారులకు సూచించారు. కంది మండలం ఎద్దుమైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై మంగళవారం సమీక్ష జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా బక్కి వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల నుంచి ఎమైనా ఫిర్యాదులు వస్తే వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని, రిజర్వేషన్ల అమలు పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించాలని ఫ్యాక్టరీ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగ సంఘాలు కలిసి సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సభ్యులు శంకర్ రాంబాబు నాయక్, ఓడీఎఫ్ సీజీఎం ప్రసాద్, హెచ్‌ఆర్ జీఎం విజయ దత్తు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జహీరాబాద్, జనవరి 21 : జహీరాబాద్ మున్సిపల్‌లో పనిచేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. కార్మికులకు వేతనాలు పీఎఫ్, ఈఎస్ఐ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నాయకులు యశోదమ్మ, సంజీవ్, పాండు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి

అందోల్, జనవరి 21: అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీ రామాగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగభూషణం అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తిరుపతికి పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డులో నిర్వహించే సభలు ప్రజలందరికీ తెలిసేలా నిర్వహించాలని, అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. సభల్లో అన్ని వర్గాల ప్రజలు,నాయకులు పాల్గొనే అవకాశం కల్పించాలని అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటేశం, నాగరత్నంగౌడ్, సునీల్‌కుమార్, షకీల్, గోపాల్, ఖలీల్, శంకర్, మహేశ్‌యాదవ్, నాగరాజు, అశోక్, దిలీప్‌జైన్, గోరే, రఫిక్, రమణ, వాహీద్, పరిపూర్ణం పాల్గొన్నారు.

250 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

అందోల్, జనవరి 21: అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న జోగిపేట పోలీసులు వాటిని సివిల్‌సప్లై అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా జోగిపేట ఎస్సై పాండు వివరాలు వెల్లడించారు. మంగళవారం ఉదయం జోగిపేటలో బసవేశ్వర చౌక్ వద్ద వాహనాలు తనిఖీచేస్తుండగా అనుమానాస్పదంగా బియ్యం ఉండడంతో లారీని స్టేషన్‌కు తరలించామన్నారు. అనంతరం సివిల్‌సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు రేషన్‌బియ్యంగా గుర్తించి లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లారీలో ఉన్నవి రేషన్ బియ్యమేనని వాటిని హైదరాబాద్ కూకట్ పల్లి నుంచి ఇక్కడికి తీసుకు వచ్చినట్లు డ్రైవర్ చెప్పారని సివిల్ సప్లై తహసీల్దార్ ప్రభాకర్ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని సివిల్ సప్లై గోదాంకు తరలించామని బియ్యం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తున్నవనే విషయాలపై ఆరా తీస్తున్నామన్నారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీఎస్సీ రమేశ్, ఎస్సైలు పర